సంక్షేమ సారథి జగనన్న

• సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ చిత్రాలు ధరించిన చిన్నారులతో ఎమ్మెల్యే కిలివేటి, నేతలు

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం నాయుడుపేట మున్సిపాలిటీ బీఎంఆర్ నగర్ సచివాలయ పరిధిలోని 18 వార్డులో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. భూపయ్య కాలనీలో సీఎం జగనన్న ముఖచిత్రాలు ధరించిన చిన్నారులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి అక్కడి మహిళలతో కలిసి గొబ్బెమ్మ ఆట ఆడి సందడి చేశారు. ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. ప్రతిచోట ఎమ్మెల్యేకు స్థానికులు శాలువలు కప్పి పూలమాలలు వేసి సత్కరించి స్వాగతించారు. స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్ కొండూరు రామకృష్ణంరాజు, మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, నేతలు కామిరెడ్డి రాజారెడ్డి, బైనా మల్లికార్జునరెడ్డి, కటకం జయరామయ్య, కిషోర్‌యాదవ్, చంద్రారెడ్డి, జి. సిద్ధయ్య, కె.చెంచయ్య, దారా రవి, సీహెచ్ కుమార్, షేక్ రహ్మతుల్లా, పి.రాహుల్, ఏ బాబు, మహేష్ పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలతోనే ఆర్థికాభివృద్ధి



ట్రై సైకిల్ కోసం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగుడు

• గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు: రాష్ట్రంలో పేద ప్రజలకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ ఫలాలతోనే ఆర్థికాభివృద్ధి జరుగుతుందని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. లింగవరం, శివలింగాపురం, తాళ్లబైట, పల్లెవానిదిబ్బ గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఆర్థికభరోసా కల్పించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. తీరప్రాంత గ్రామాలాభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. దివ్యాంగుడు మస్తానయ్య ట్రైసైకిల్ అందజేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, ఎరటపల్లి జానకిరామిరెడ్డి, వైస్ ఎంపీపీలు కుమారస్వామిరెడ్డి, చెంగయ్య, ఎంపీటీసీలు దారా కోటేశ్వరరావు, జానకిరాం, సర్పంచ్ సుబ్రమణ్యం, మండల పార్టీ కన్వీనర్ పరంధామరెడ్డి, నేతలు శివకుమార్,రమేష్, ఎంపీడీఓ విష్ణుచిరంజీవి పాల్గొన్నారు.

క్లుప్తంగా

మామిడి పంటలో సస్యరక్షణ చర్యలు



సస్యరక్షణ చర్యలను వివరిస్తున్న కార్తీక్

గూడూరురూరల్: మామిడి పంటలో సస్యరక్షణ చర్యలతో అధిక ప్రయోజనం పొందవచ్చని మండల ఉద్యానశాఖాధికారి ఆర్.కార్తీక్ తెలిపారు. కొమ్మనేటూరు గ్రామంలో మంగళవారం మామిడి పంటలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. వీఏఏ కె.ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

రాపూరు: రాపూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి, ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ అరుణ తెలిపారు. పెంచలకోనలో మినీ అంగన్‌వాడీ పోస్టుకు, వేపినాపిలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటికి ఈనెల 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు స్థానిక అంగన్‌వాడీ ప్రాజెక్టులో సంప్రదించాలని ఆమె కోరారు.

సర్వే త్వరితగతిన పూర్తిచేయాలి



సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ వెంకటరమణ

కోట: మండలంలోని నెల్లూరుపల్లి, తిన్నెలపూడి గ్రామాల్లో మంగళవారం డీఎల్‌పీఓ వెంకటరమణ గ్రామ స్వామిత్వ గ్రౌండ్ వ్యాలిడేషన్ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పంచాయతీ ఆస్తులు, ఖాళీ స్థలాలు పరిశీలించారు. క్షేత్రస్థాయి సర్వే పూర్తయిన తరువాత గ్రామకంఠంలోని ఇంటి యజమానులకు ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ స్వరూపారాణి, సెక్రటరీలు రాజశేఖర్, అల్లాభక్షు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల తనిఖీ



నాడు-నేడు పనులు తనిఖీ చేస్తున్న ఎంఈఓ

దొరవారిసత్రం: దొరవారిసత్రంలోని కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులను ఎంఈఓ మస్తానయ్య మంగళవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని ఎంఈఓ తెలిపారు.

ముగ్గుల పోటీలు రేపు

సైదాపురం: స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్నం నుంచి మండల స్థాయి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ ఎస్ఎస్ నాయుడు తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించేందుకు స్థలాన్ని పరిశీలించారు. ముగ్గుల పోటీలకు మండలంలోని మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

దొరవారిసత్రం: హైరిస్క్ గర్భిణులపై ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షిస్తుండాలని డీవీ సత్రం పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య తెలిపారు. వేణుంబాకంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

గూడూరు: ఈనెల 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ బెంగళూరులో జరగనున్న 17వ జాతీయ సీఐటీయూ జాతీయ మహాసభలను పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా జెండాలను ఆవిష్కరిస్తున్నట్లు సీఐటీయూ మున్సిపల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.గోపీనాథ్ పేర్కొన్నారు. ఈమేరకు మున్సిపల్ కార్యాలయం సమీపం, పాత బస్టాండ్ ప్రాంతంలోని టవర్‌క్లాక్ సెంటర్‌లో జెండాలను ఆవిష్కరించామన్నారు. కార్యక్రమంలో జోగి శివకుమార్, బీవీ రమణయ్య, బి. చంద్రయ్య పాల్గొన్నారు.

ఊర్లకు వెళ్లే వారి సమాచారం ఇవ్వాలి

సూళ్లూరుపేట: సంక్రాంతి పండుగకు సూళ్లూరుపేట పట్టణం నుంచి సొంత గ్రామాలకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ వెంకటేశ్వర్లురెడ్డి, ఎస్ఐ రవిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊర్లకు వెళ్లే వారు సమాచారాన్ని పోలీసులకు తెలిపితే ఆయా ఇళ్లపై నిఘాపెడతామని అన్నారు. కోడిపందేలు, పేకాట ఆడుతుంటే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలు, ఊరేగింపులకు పోలీసుల అనుమతి తీసుకోవాలని కోరారు. అలాగే అశ్లీల నృత్యాలు, డీజేలు పెట్ట కూడదని వారు తెలిపారు.

రిజిస్ట్రేషన్ చేసుకుంటే సమస్యలు రావు



రిజిస్ట్రేషన్లపై అవగాహన కల్పిస్తున్న జిల్లా రిజిస్ట్రార్

చిల్లకూరు: భూములను పక్కాగా రిజిస్ట్రేషన్ చేసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రావని జిల్లా రిజిస్ట్రార్ పీవీఎన్ బాబు తెలిపారు. తీపనూరు, పెంటపాడు రెవెన్యూ పరిధిలోని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ భూముల క్రయవిక్రయాలు రిజిస్ట్రేషన్లు కాకుండా అగ్రిమెంట్లు చేసుకుంటారని దీనివల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. రిజిస్ట్రేషన్లు చేసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చడంతో పాటు పక్కాగా రికార్డులు ఉంటాయని, దీనివల్ల ఎలాంటి ఇబ్బందులు రావన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టి పక్కాగా పట్టాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ మురళి, పంచాయతీ కార్యదర్శులు జమీర్, మనో పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, అశ్లీల నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి హెచ్చరించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన సబ్‌డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటిని సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. పండుగకు ఊర్లకు వెళ్లేవారు ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో సమాచారం ఇస్తే, ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. సీఐలు హజరత్‌బాబు, వెంకటేశ్వరరావు, దశరథరామారావు, హరికృష్ణ పాల్గొన్నారు.

జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ



స్రవంతిని అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ

గూడూరు: పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న డి. స్రవంతి అనే విద్యార్థిని కబడ్డీ, స్విమ్మింగ్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం, పీడీలు మాధవిలక్ష్మి, విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు వారు విద్యార్థినిని మంగళవారం అభినందించారు. వారు మాట్లాడుతూ గత నెల 31న నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ, స్విమ్మింగ్ పోటీల్లో స్రవంతి అనే విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 10నుంచి 13వ తేదీ వరకు విజయనగరంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

పోషక పదార్థాల తయారీపై అవగాహన



బిస్కెట్‌లను పంపిణీ చేస్తున్న డాక్టర్ గోవిందరాజులు

వెంకటగిరిరూరల్: పట్టణంలోని కృషివిజ్ఞాన కేంద్రంలో మెప్మా మహిళలకు పోషక పదార్థాల తయారీపై మంగళవారం అవగాహన కల్పించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. గోవిందరాజులు మాట్లాడుతూ మహిళలకు ఇంటి పరిసర ప్రాంతాల్లో లభించే మునగ, జామపండ్లతో పోషక విలువలు కలిగిన బిస్కెట్లు తయారీ చేసుకోవచ్చన్నారు. గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ విజయశ్రీ మాట్లాడుతూ కృషివిజ్ఞాన కేంద్రం ద్వారా మునగాకు, జామపండ్లు, చిరుధాన్యాలతో తయారీ చేసే బిస్కెట్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. మహిళలు దీనిపై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలకు తయారు చేసిన బిస్కెట్‌లను పంపిణీ చేశారు.

ఆక్వా జోన్‌లో చేరడం తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న మత్స్యశాఖ అధికారులు

చిల్లకూరు: ఆక్వా సాగు చేసే రైతులందరూ జోన్ పరిధిలోకి సభ్యులుగా చేరడం తప్పనిసరని మత్స్యకార అధికారి రఘుబాబు తెలిపారు. మండలంలోని తిక్కవరం గ్రామంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆక్వాసాగు చేసే రైతులకు పలు రాయితీలు కల్పించే క్రమంలో రైతులు ఆయా జోన్ పరిధిలో సభ్యులుగా చేరాలన్నారు. ఇందుకు మండలంలో ఏరూరు, తిప్పగుంటపాళెం రెండు జోన్‌లు ఉన్నాయని వీటిలో సభ్యులుగా చేరాలన్నారు. సభ్యులుగా చేరిన వారికి సీడ్, ఫీడ్, విద్యుత్ సౌకర్యాలతో రాయితీలు లభిస్తాయని తెలిపారు. పుష్పరాజ్, సర్పంచ్ సతీష్‌రెడ్డి, తేజస్విని పాల్గొన్నారు.

చికిత్స కోసం ఆర్థికసాయం



బాధిత మహిళకు చెక్కు అందిస్తున్న నాగరాజు

చిల్లకూరు: మండలంలోని ఏరూరు పంచాయలోని అల్లీపురం గ్రామానికి చెందిన ఓ మహిళ చికిత్స నిమిత్తం రూ.10 వేల ఆర్థికసాయన్ని మంగళవారం చిల్లకూరు పీసీఎస్ అధ్యక్షుడు, రామసేతు ఫౌండేషన్ నిర్వాహకులు చేవూరు నాగరాజు అందించారు. అల్లీపురానికి చెందిన నెల్లిపూడి మస్తానమ్మ ఇటీవల పక్షవాతం వచ్చి మంచానికి పరిమతమైంది, వైద్యం చేయించుకునేందుకు కూడా ఆర్థికస్తోమత లేకపోవడంతో కుటుంబసభ్యులు కూలి ద్వారా వచ్చిన నగదుతో ఆమెకు తాత్కాలిక వైద్యం అందిస్తుందన్నారు. విషయం తెలిసి నాగరాజు ఆమెకు చికిత్స నిమిత్తం రూ.10 వేల చెక్కును ఆర్థికసాయంగా అందించారు.

మర్లపూడిలో గ్రామసభ



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సైదాపురం: మండలంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీల్లో భాగంగా గ్రామసభను మంగళవారం మర్లపూడి గ్రామంలో నిర్వహించారు. గ్రామసభకు జెడ్పీటీసీ సభ్యుడు చిత్తలూరు పోలయ్య, ఎస్ఆర్పీ లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ అత్యవసర సమావేశం నేడు బుధవారం ఉదయం 11గంటలకు కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనకు సంబంధించిన 42 అంశాలతో కూడిన అజెండాలు కౌన్సిల్ ఆమోదం కోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్‌లు, అధికారులు సమావేశానికి విధిగా హాజరుకావాలని కోరారు.

కంప్యూటర్ల వితరణ



కంప్యూటర్లను అందజేస్తున్న రవీందర్‌రెడ్డి

ఓజిలి: మండల రెవెన్యూ కార్యాలయానికి రెండు కంప్యూటర్లు, ఒక ల్యాప్‌టాప్‌ను భట్లకనుపూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత బచ్చల రవీందర్‌రెడ్డి మంగళవారం తహసీల్దార్ లాజరస్‌కు అందజేశారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లను గున్నం సేవా ట్రస్ట్ నిర్వాహకులు గున్నంరెడ్డి రాధారెడ్డి, మధుసూదన్‌రెడ్డి దంపతులు వితరణ చేశారు. ఏఎంసీ డైరెక్టర్ కృష్ణయ్య, దామోదర్‌రాజు, రామచంద్రరాజు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరామయ్య

వెంకటగిరి: వెంకటగిరి మున్సిపల్ కమిషనర్‌గా బి.వెంకటరామయ్యను నియమిస్తూ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి పవన్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటగిరి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న సి.గంగాప్రసాద్ అనారోగ్యకారణాలతో సెలవుపై వెళ్లడంతో చీమకుర్తి మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న బి. వెంకటరామయ్యను వెంకటగిరి మున్సిపల్ కమిషనర్‌గా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సంచులు వినియోగించేలా చర్యలు

నాయుడుపేటటౌన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్ దుకాణాల్లో గుడ్డ సంచులను వినియోగించేలా సచివాలయ ఉద్యోగులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సారథ్యంలో సచివాలయ శానిటరీ కార్యదర్శులు బృందాలుగా మంగళవారం పట్టణంలోని పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. నాయుడుపేట మున్సిపాలిటీని స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రథమంలో నిలిచేలా పనిచేస్తున్నట్లు సచివాలయ ఉద్యోగులు వెల్లడించారు.

వృద్ధుడు అదృశ్యంపై ఫిర్యాదు



పెంచలయ్య

సైదాపురం: మండలంలోని తోచాం గ్రామానికి చెందిన అండే పెంచలయ్య(72) కన్పించలేదంటూ కుటుంబసభ్యులు సైదాపురం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. తోచాం గ్రామానికి చెందిన అండే పెంచలయ్య గత నెల 22న బర్రెలను మేపేందుకు ఇంట్లో నుంచి వెళ్లారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు. వివిధ ప్రాంతాల్లో ఆయన కోసం గాలించినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో పోలీసులకు బాధిత కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు.

పేదలకు దుస్తుల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ రోహిణి

గూడూరు: సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సీఆర్‌రెడ్డి ఆసరా పథకం కింద పేదలకు చీరలు, పంచెలతోపాటు అరిసెలు, స్వీట్లను డాక్టర్ రోహిణి చేతులమీదుగా అందజేశారు. పట్టణంలోని డీఎస్‌ఆర్ కమ్యూనిటీ హాలు ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఉపాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను, పేద, ధనిక తేడా లేకుండా అందరూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతోనే దుస్తులు పంపిణీ చేశామన్నారు. దాతలుగా బండి ధనుంజయరెడ్డి, సిద్దారెడ్డి, కృష్ణారెడ్డి, సన్నుత్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి వ్యవహరించారు.

గిరిజన మహిళలకు చీరల పంపిణీ

పట్టణ సమీపంలోని గాంధీనగర్ ఎస్టీ కాలనీలోని గిరిజన మహిళలకు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. సంస్థ సభ్యుడైన బాలకృష్ణం నాయుడి దాతృత్వంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ తెలిపారు.

సంక్రాంతి క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

దక్కిలి: యువత క్రీడల్లో రాణించాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. దక్కిలిలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడాప్రాంగణంలో మంగళవారం కమ్మపల్లి రోడ్డు సెంటర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ విజేత జట్టుకు రూ.30 వేలు, రన్నర్ జట్టుకు రూ.15వేలు అందజేస్తామని చెప్పారు. హెచ్‌ఎం ఎస్. సుబ్రమణ్యం, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుమతమ్మ పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మోటార్‌సైకిళ్లు పంపిణీ చేస్తున్న రఘుబాబు

ఓజిలి: మత్స్యశాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు అన్నారు. మండలంలోని ఇనుగుంట గ్రామంలో మత్స్యకార సహకార సంఘం సభ్యులకు టీవీఎస్ మోటారు సైకిళ్లు, ఐస్‌బాక్సులు మంగళవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు చెరువులోని చేపలను పెంచుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని చెప్పారు. సిబ్బంది పుష్పరాజ్ పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాల్లో కిలివేటి



నాయుడుపేటలో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట: తెలుగు పండుగలను ఘనంగా జరుపుకుందామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం నాయుడుపేట మున్సిపాలిటీలోని ప్రైవేట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. తెలుగు పండుగల పర్వదినాలను పురస్కరించుకుని ముందుస్తుగా సంక్రాంతి పండుగలు జరుపుకుంటున్న నేపథ్యంలో వివిధ వేషధారణల్లో ఉన్న చిన్నారులను అభినందించారు. పిండివంటలతో ఆత్మీయతలు, బంధువుల ప్రేమ, అనురాగాలకు పెద్దపండుగ ప్రత్యే కతని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కండలేరులో 52.687టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం 52.687 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 1,500, పిన్నేరు వాగుకు10, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిజ్‌కు 30, హైలెవల్ స్లూయిజ్‌కు 50, క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.